యుగనిర్మాణ యోజన పరిచయము



మా మనవి

ప్రపంచంలోని మేధావులందరూ తమ వర్గభేదాలను, సంకుచిత తత్వాన్ని విడనాడి విశ్వ సౌభ్రాతృత్వాన్ని, వసుధైవ కుటుంబక భావనను, పెంపొందించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. నిజమే! జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ! దేశభక్తి ఉండవలసిందే. ఎవరి జాతీయత, ఎవరి సంస్కృతి, వారికి వందనీయమే! కాని విశ్వమంతా మన మాతృభూమియే. అందులో మనకు జన్మనిచ్చిన దేశం ఒక భాగం మాత్రమే. భగవంతుని దృష్టిలో, మహాత్ముల దృష్టిలో, ప్రపంచమంతా ఒక రాష్ట్రం మాత్రమే. ఆ రాష్ట్రీయ భావన ప్రపంచ ప్రజలందరిలోనూ కలగాలని వారి కోరిక. జన్మచేతగానీ, ఎన్నిక చేతగానీ ఒక్కొక్కరు ఒక్కొక్క మతానికి అంకితమై ఉండవచ్చు. ఒక సంస్థలో సభ్యులు కావచ్చు. ఒక గురువుకు శిష్యులై, అంకితమై ఉండవచ్చు. కాని విశ్వమతంలో వీటన్నిటినీ వివిధ భాగాలుగా గ్రహించాలి. సత్యసనాతన ధర్మం ఒక్కటే. అన్ని మతాలూ, అన్ని ధర్మసంస్థలూ ప్రధానమైన అంశాలను ఒకటిగానే గ్రహించాయి. ప్రవక్తలందరూ ఒకే ధర్మాన్ని వారి వారి దృష్టికోణంలో, వారివారి భాషలలో వివరించారు. ఆత్మోన్నతికీ, వారివారి మార్గదర్శన విధానాన్ని రూపొందించారు. కాని అవతారాలు, ప్రవక్తలు, మహర్షులు, మనుషులు అందరూ ఆశించింది ఒక్కటే! అదే విశ్వమతం, విశ్వమానవ సౌభ్రాతృత్వం.

ఇతర మతాలను, ఇతర సంస్థలను ద్వేషించకండి. అన్నిటినీ గౌరవించండి. అన్నిటిలోనూ మంచిని గ్రహించండి. అంతా ఒక కుటుంబంగా భావించి, మనుగడ సాగించండి. ద్వేషం, సంకుచితత్వం, మానవజాతిని ప్రస్తుతం ఉన్న నీచ, నికృష్ట స్థితికి దిగజార్చాయి. మానవజాతి దృష్టికోణాన్ని, ఆలోచనా విధానాన్ని, ప్రవర్తనను, మార్చడానికి మార్గం లేకపోలేదు. అన్ని మతాలలోనూ, అన్ని సంస్థలలోనూ, ఆత్మోన్నతి పొందిన మనుషులు,

మేధావులు ఉన్నారు. వారందరూ ఒక బృందంగా ఏకమై కలిసికట్టుగా పనిచేస్తే అది సాధ్యమే.

ఎవరికి తోచిందివారు విశ్వమానవునికి, జనతా జనార్ధనునికి సమర్పించండి. మీకు భగవంతుడిచ్చిన సంపద ఎన్నోవిధాలు. మీ సమయము, ధనము, శ్రమ, పలుకుబడి, విద్య, జ్ఞానము, కళలు, సంస్కృతి, అన్నిటినీ ప్రజాశ్రేయస్సుకు వినియోగించండి. మీ సంస్థలో సభ్యులకు ముందు కనువిప్పు కలిగించండి. సాంప్రదాయాలను గుడ్డిగా అనుసరించడం మాని వివేక పూరితంగా ఆచరణ ప్రారంభించడానికి తగినంత స్ఫూర్తినీయండి. ఈ ప్రణాళికను మూడంచలుగా ఆచరణలో పెట్టాలి. అవి (1) వ్యక్తి నిర్మాణం (2) కుటుంబ నిర్మాణం (3) సమాజ నిర్మాణం. ముందు మిమ్ములను మీరు ఆదర్శవంతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుకోండి. మీ ప్రవర్తనలోని విశిష్ఠతను ముందుగా గమనించి, గౌరవించి, ఆచరించేవారు మీ కుటుంబ సభ్యులే. మీ కుటుంబం ఆదర్శవంతమైన ఆచరణను ప్రారంభిస్తే మిమ్ముచూచి మీ పొరుగువారు, మీ మిత్రులు, మీ బంధువులు మారి తీరుతారు. మీలో లోపాలను సరిదిద్దుకోకపోతే, మీ ప్రవచనాలను ఎవరూ గౌరవించరు. సమయసంయమం, ఇంద్రియ సంయమం, వాక్సంయమం, అర్థ సంయమం, మనిషిని మనీషిగా, మహర్షిగా తీర్చిదిద్దుతాయి. వీటిని అవలంబించడమే నిజమైన సాధన. ఆత్మోన్నతికి ఏకైక మార్గం. అప్పుడే పరమాత్మతో సన్నిహిత సంబంధం కలుగుతుంది. అదే ఉపాసన. అప్పుడు సమాజం మీ ప్రవర్తనను ఆదర్శంగా గ్రహిస్తుంది. మిమ్ములను అనుసరిస్తుంది. అదే ఆరాధన. ఈ ఉపాసన, సాధన, ఆరాధనలతో భగవంతుని ప్రీతిపాత్రమైన పూలతోటగా, ఈ విశాల విశ్వం స్వర్గంగా మారిపోతుంది. సత్యయుగానికి నాంది పలుకుతుంది. అదే మన లక్ష్యం.

మీ

యుగనిర్మాణ యోజన, గుంటూరు

గురుదేవులు వేదమూర్తి, యుగద్రష్ట, తపోనిష్ఠ పండిత శ్రీరామశర్మ ఆచార్య - ఒక పరిచయం

ప్రాచీన కాలమునుండి ఆధునిక కాలము వరకు ప్రపంచ చరిత్రను అవలోకిస్తే జీవితగమ్యాన్ని, సృష్టి రహస్యాన్ని పరిశోధించి, ఆకళింపు చేసుకొని వారు పొందిన అనేక అనుభూతులను, శాశ్వత శాంతిని ప్రసాదించే మార్గాలను, తాము ఆచరించి తోటి మానవులకు అందించటానికి, దేశకాల పరిస్థితులకు అనుగుణంగా, నారద మహర్షి సప్తఋషుల దగ్గరి నుండి రాముడు, కృష్ణుడు, బుద్ధుడు, జీసస్, జౌరాస్టరు, మహమ్మద్ వంటి అవతారమూర్తులుగా; ప్రవక్తలుగా; పైథాగరస్, సోక్రటీసు, ప్లాటో, శ్రీ శంకరాచార్య, శ్రీరామానుజాచార్య వంటి తత్వవేత్తలుగా; అక్బరు, చంద్రగుప్తుడు నెపోలియన్ మొదలైన ఖ్యాతిగాంచిన చక్రవర్తులుగా; రాజారామమోహనరాయ్, గాంధీ, మార్టిన్ లూథర్, కార్ల్‌మార్క్స్ వంటి సామాజిక స్పృహను గొనితెచ్చే మహనీయులుగా ఉద్భవించారు. ఎందరో అలాగే శ్రీవీరబ్రహ్మంగారు, శ్రీరామకృష్ణ పరమహంస, శ్రీ అరవిందులు, షిర్డీబాబా, శ్రీసత్యసాయిబాబా, కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్యులు వంటి వారెందరో మానవాళికి పట్టిన తీవ్రమయిన జాడ్యాలను, దుర్గతిని రూపుమాపి అనేక సంకట పరిస్థితులలో చేయూతనిస్తూ, మార్గదర్శకులై ధర్మాన్ని రక్షించటానికి పరిణామక్రమానికి తోడ్పడటానికి ఎందరో మహానుభావులు ఉద్భవించారు. ఇదేకోవకు చెందిన వారిలో మానవసమాజాన్ని ప్రస్తుత పరిస్థితులలో నున్న తమస్సునుండి లేపి, జాగరూకులను గావించి, దివినుండి భువికి స్వర్గావతరణను గావించటానికి, ఆధ్యాత్మికతకు పేరెన్నికగన్న, ఆర్యావర్తంగా పిలువబడే,

ఉత్తర హిందూ స్థానమునందు ఆగ్రావద్ద అవల్‌ఖేడా అనే ఒక పల్లెటూరులో ది.**11-9-1911**న ఒక జమిందారీ వంశములో జన్మించాడు పండిత శ్రీరామశర్మ ఆచార్య **10** సంవత్సరాల ప్రాయం వరకు జీవితాన్ని ఆడుతూ పాడుతూ అందరివలె, గడిపి, శ్రీ మదనమోహన్ మాలవ్యాగారిచే "గాయత్రీ దీక్షను" పొంది తండ్రిగారి వలన లఘుకౌముది, సిద్ధాంతకౌముదుల ఆధారంగా సంస్కృత వ్యాకరణాన్ని మథించి, భాగవత పురాణాలను జీర్ణించుకున్న సమయములో, వెతుక్కొనకుండానే **15**వ ఏట యోగస్థితి యందు ఆయన ఒక తేజోరూపధారియైన సద్గురు దర్శనముతో జీవితములో, సౌభాగ్య సూర్యోదయాన్ని గాంచి, తాను గతమూడు జన్మలలో ఎవరని తెలుసుకొని, ఆయన నిర్దేశానుసారము ఈ సంపూర్ణ మానవాళి నష్టపోయే పరిస్థితులను రూపుమాపటానికై సరియైన మార్గాన్ని చూపెట్టి, ఋషి పరంపరను పునరావృత్తంచేస్తూ దేవసంస్కృతిని, పునః ప్రతిష్ఠ చేయటానికి విశ్వమానవ వికాసము కోసము, లోకకళ్యాణార్థము గతితప్పిన మతులలో మెలిగే మానవుల సంకల్పబలాన్ని దృఢతరం చేయటానికి, సత్‌ప్రవృత్తుల బీజాన్ని నాటి, అంకురింపచేసి, వికసింపచేయటానికి; దయ, శాంతి, ప్రేమ, కరుణలను పెంపొందించటానికి, "వసుధైవ కుటుంబకం మరియు లోకాః సమస్తా సుఖినో భవంతు" అన్న ప్రాచీన ఋషుల భావాలకు రూపకల్పన చేయటానికి నిర్విరామదీక్షతో **15**వ ఏట నుండి కంకణము కట్టుకొని, ఆవునేతి అఖండ దీపసమ్ముఖములో, గోసంస్కారిత ఆహారాన్ని స్వీకరిస్తూ, తన కుటుంబ బాధ్యతలను వీడక, **24** సంవత్సరాలు నిరవధికంగా గాయత్రీ మహాశక్తియొక్క **24** మహాపునశ్చరణలను (మహా పురశ్చరణ అంటే సంవత్సరానికి **24** లక్షల గాయత్రీ జపము) గావించి

గాయత్రీసిద్ధిని పొందిన సిద్ధపురుషుడు. ఈయన గురు ఆదేశానుసారము, **24** సంవత్సరాల సాధన అనంతరము **1956**వ సంవత్సరములో ఉత్తరప్రదేశ్‌లోని మధురలో సహస్రకుండీయ గాయత్రీయజ్ఞాన్ని పూర్ణాహుతిగా, వేలసంఖ్యలో గాయత్రి సాధకులు దేశం నలుమూలల నుండి పాల్గొనగా, వారందరిని ఏకత్రితము చేసి నవసమాజ నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టటానికి "యుగనిర్మాణ యోజన" అనే వ్యవస్థని స్థాపించిన యజ్ఞపురుషుడు ఈయన.

అనేక పర, అపర విద్యలపై అధికారము కలిగినట్టివారు. గాయత్రీ తంత్ర విద్యారహస్యక, సాధనాక్షేత్రాలలో వీరు గావించిన పరిశోధనలు అపారమయినవి, గణనీయమైనవి. నాలుగు వేదాలను **108** ఉపనిషత్తులను, **18** పురాణాలను, **18** ఉపపురాణాలను, **6** దర్శనాలను, **24** గీతలను, అరణ్యకాలను, అందరికి అర్థమయ్యే సులభశైలిలో రచించి అని లుప్తం గాకుండా చూశారు. "గాయత్రీ మహావిజ్ఞాన్" వంటి **2**వేలుకు పైగా రచనలు చేశారు. తన జమిందారి సంతటిని వెచ్చించి, మధురలో, "గాయత్రి తపోభూమి"ని స్థాపించి ఉత్తరభారత దేశమంతటా "యుగనిర్మాణయోజన" కేంద్రాలను స్థాపించి, కొన్ని లక్షలమందికి కుల, మత, లింగ వయోభేదాలు లేకుండా, గాయత్రి మంత్రదీక్షనొసగి, మానవుని వక్రమార్గము వైపుగొనియే బుద్ధిని సన్మార్గమువైపు ప్రేరేపిస్తున్నారు. యుగానుకూల రచనలద్వారా ఆధునిక సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను సూచిస్తూ, లక్షల వ్యక్తుల జీవితాలలో చెప్పుకోదగిన మార్పులను తీసికొనివచ్చారు.

దేవాత్మ అయిన హిమాలయాలతో, ఆరు నెలలనుండి ఒక సంవత్సరము పాటున నాలుగుసార్లు ఇప్పటికి ఆ పరమ గురువుల

ప్రేరణ పొంది, హిమాలయగుహలలో ఋషుల సాక్షాత్కారాన్ని పొంది ఉపాసన సాధన, ఆరాధనలనే సూత్రాల ఆధారంగా వారందించిన విజ్ఞానంతో వ్యక్తి, కుటుంబ, సమాజ నిర్మాణ కేంద్రాల ద్వారా సాధించటానికి శతసూత్ర కార్యక్రమాలను రూపొందించి నిర్వహిస్తున్నారు. తన భావాలను అందరికి అందచేయటానికి, ఆధ్యాత్మికతను ఆధునిక మానవునికి వైజ్ఞానిక ఆధారాలతోను స్పష్టముగా అర్థము అయ్యేటట్లు చేయటానికి "అఖండజ్యోతి" "యుగనిర్మాణ యోజన"లనే మాసపత్రికలను స్థాపించి, వీటి వలన ప్రభావితులైన వారిని నవసమాజ నిర్మాణానికి, కార్యరతులను చేస్తున్న కార్యదక్షుడు ఈయన.

వర్ణాశ్రమ ధర్మాలను పాటిస్తూ, తన **60**వ సంవత్సరాన వానప్రస్థాశ్రమాన్ని స్వీకరించి, తన సతీమణి మాతా భగవతీదేవిశర్మతో, **1971**లో సప్తఋషులు సాధన గావించిన పరమ పునీతమయిన "సప్తసరోవర్" ప్రదేశములో, గాయత్రీ మంత్రద్రష్ట అయిన విశ్వామిత్రుడు సాధనచేసిన స్థలములో "శాంతి కుంజ్" అనే ఆశ్రమాన్ని స్థాపించారు. ధర్మం యొక్క వైజ్ఞానిక ఆధారాలను సుస్పష్టము గావించుటకు "**24** గాయత్రి శక్తి కేంద్రాలు"తో అత్యంత ఆధునిక వైజ్ఞానిక పరికరాలతో గంగానదీ తీరాన "బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్" (ప్లలిరీలిబిజీబీసీ ్ఌలిదీశిలిజీ) (సుమారు **3** కోట్ల రూపాయల విలువగల దానిని) స్థాపించారు. ప్రాచీన వైదిక కాలము నుండి నేటివరకు సాధకులు అభ్యసిస్తున్న మార్గాలన్నింటిలోను హానిరహితమయిన సాధనలను; నేటి మానవ జీవితానికి సరిపోయేటట్లు "కల్పసాధన" అనే విధానాన్ని రూపొందించి, మానవ శారీరక, మానసిక ఆధ్యాత్మిక ఉన్నతికి, రాజమార్గముగా

నిరూపించి ఎందరో సాధకులకు శిక్షణ ఇస్తున్నారు.

యజ్ఞములయొక్క విశిష్టతను, యజ్ఞాలద్వారా రోగనివారణ, వాతావరణ కాలుష్య నివారణ, వృక్ష వనస్పతి, జీవజంతువులపై ఈ కొలాజికల్ ప్రభావము (జూబీళిజిళివీరిబీబిజి ।దీతీజితిలిదీబీలి) అధ్యయనముచేసి, 'యజ్ఞాథెరపీ'తో విశ్వములోని అన్ని రుగ్మతలను అంతం గావించటానికి సర్వశ్రేష్ఠ చికిత్సా పద్ధతిగా రూపొందించారు. వేదవాఙ్మయములోని "వాజపేయ యజ్ఞాన్ని" సంక్షిప్తముచేసి "గాయత్రి హవనవిధి"ని రూపొందించి, సుమారు 40 నిమిషాలలో అతి తక్కువ ఖర్చుతో (సుమారు 10రు.) సామూహికంగా యజ్ఞాన్ని గావించుకోగల్గే విధానాన్ని ప్రజల కందించిన ప్రజ్ఞాశాలి ఈయన.

"తీర్థీ కుర్వంతితీర్థాణి" అన్నట్లుగా ఆయన ఉన్న "శాంతికుంజ్" పరిసరాలను విశేషజనాకర్షణనకు లోనై "గాయత్రి నగరం"గా రూపొంది అనతికాలములోనే "గాయత్రీ తీర్థము"గా పరిణితి చెందింది. 1980 సంవత్సరము నుంచి 2000 సంవత్సరాల వరకు వున్న మధ్యకాలాన్ని "యుగసంధి"గా భావించి, ఈకాలములో సంభవించే అనేక దుష్పరిణామాలను ఎదుర్కోవటానికి, సత్యయుగస్థాపనకై 4 పంచవర్ష ప్రణాళికలను రూపొందించి, ప్రజ్ఞాపరివారాన్ని స్థాపనచేసి రాబోయే తరానికి మార్గదర్శకులను ఎంపికచేసి, శిక్షణ ఇస్తున్న భవిష్యత్ ద్రష్ట ఈయన. 1983 నుండి ఏకాంతములో పంచ వీరభద్రసాధనచేస్తూ, ప్రపంచములో పేరుకుపోయిన అశాంతిని పాలద్రోలటానికి సూక్ష్మీకరణ ప్రభావాన్ని అందచేస్తున్న తేజోమూర్తి ఈయన.

తరువాత ఆశ్రమ క్రియాకలాపాలు అన్ని ఆయన, సహధర్మచారిణి మాతా భగవతీదేవిశర్మ ఆధ్వర్యములో సమర్థవంతముగా జరిగాయి.

ఇప్పుడు కుమార్తె శైలబాలపండ్యా ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

ఇప్పటివరకు, ప్రపంచములో మతపరముగా జరిగిన పోరాటాలలో చిందిన రక్తప్రవాహము, యుద్ధాలవల్ల చిందిన రక్తం కంటే ఎంతో ఎక్కువ. అందుచేత వివిధ మతాలలోని మూలసిద్ధాంతాలను, వైజ్ఞానిక విశ్లేషణతో ఒకే విశ్వధర్మ సంస్థాపన కోసము కృషి సల్పుతున్నారు. ఋషి ప్రణీతమయిన "ప్రజాపురాణము" అందిస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి.

తన ఆధ్యాత్మిక జన్మదినమున "వసంత పంచిమ" **(13-2-86)** నుండి భారతీయ ధర్మాన్ని భారతీయ సంస్కృతిని, మారిన ఆధునిక పరిస్థితులలో ఆచరణ యోగ్యముగా మలచి విద్యయొక్క నిజమయిన అంతరార్ధాన్ని ప్రబోధించే, **5000** పైగా విశ్వవ్యాప్తముగా "ప్రజ్ఞా ప్రశిక్షణా విద్యాలయాలను" (ఇరిరీఖిళిళీ రీబీనీళిళిజి) నెలకొల్పబోతున్న ధీశాలి.

సమస్త దేవతల సమస్త ఋషి సముదాయాల ప్రాణప్రతిష్టలు గావించబడిన, చైతన్యసిద్ధపీఠం. "దేవాత్మ హిమాలయ" రూపములో గాయత్రీతీర్ధము శాంతికుంజ్ వద్ద నిర్మించబడినది. ఋషులందరి ప్రత్యేక నిర్మాణాత్మక విధానాలకు, ప్రాతినిధ్యము వహించే క్రియాకలాపాలు "శాంతికుంజ్" నుండి రూపొందించబడున్నాయి. ఇప్పుడు డా॥ ప్రణవ పండ్యాజీ నేతృత్వంలో దేవసంస్కృతే విశ్వవిద్యాలయం నడుస్తున్నది.

1. పరశురాముని పరశుపు పారలకు, ప్రతీకగా, కుసంస్కారాల నాశనం, సుసంస్కారాల అభివర్ధనం.
2. భగీరధునివలె జ్ఞానగంగను ప్రవహింపచేసి, క్షామనివారణచేసి సద్భావవలను పెంపొందించటం.
3. చరకునివలె వన ఔషధులతో మానవుని గుణకర్మ స్వభావాలలో

మార్పును తీసుకొనిరావటం.

4. వ్యాసునివలె ప్రజ్ఞాపురాణాల 18 భాగాలను వెలువరించటం.

5. పతంజలివలె యోగవిజ్ఞానాన్ని ఆధునిక మానవుల శారీరక సామర్థ్యానికి అనుకూలంగా 'కల్పసాధన' ప్రణాళిక వెలువరించటం.

6. యాజ్ఞవల్క్యునివలె వాతావరణ కాలుష్యాన్ని, యజ్ఞవిధానాలద్వారా నిర్మూలించడం.

7. విశ్వామిత్రునివలె గాయత్రీ మంత్ర జపప్రభావాన్ని ఉపయోగించి మంత్రశక్తిని వైజ్ఞానిక పద్ధతులలో అనుసంధానము గావిస్తూ సద్బుద్ధిని ప్రేరేపింపజేయటం.

8. జమదగ్ని వలె గురుకుల, అరణ్యకాల విధానాన్ని పునరుద్ధరించటం.

9. నారదుని వలె యుగసంగీతము ద్వారా, జనజాగరణ కార్యక్రమాలను రూపొందించటం.

10. వసిష్ఠునివలె, పురుషార్థ ప్రాముఖ్యతను, భాగ్యముకంటె (ఓటిశిలి) ప్రబలమైనదని నిరూపించి, ధర్మాన్ని రాజనీతిని సంధానం చేయటం.

11. ఆదిశంకరుని పీఠాలవలె, 2400 గాయత్రీ శక్తి పీఠాలను నిర్మించటం.

12. పిప్పలాదునివలె, మనస్సు మీద ఆహార ప్రభావాన్ని గుర్తించటం.

13. నూత శౌనకులవలె ప్రజ్ఞాపురాణ కథలను ప్రవచించటం.

14. హర్షవర్ధనునివలె, సమాజానికి తన సర్వస్వము దానము చేయటం.

15. కణాదునివలె ఆధ్యాత్మికత యొక్క వైజ్ఞానిక వివేచన గావించటం.

16. బుద్ధుని (పరివ్రాజకుని)వలె "వసుధైవ కుటుంబం", ఒకే విశ్వధర్మాన్ని ప్రపంచమంతా చాటిచెప్పటం.

17. అర్యభట్టునివలె, అంతరిక్షములో ప్రవహించే వివిధ శక్తుల స్పందనను (జూరీశిజీలిజీలివీగి) గమనించటం.

18. సంతజ్ఞానేశ్వర్, చైతన్య మహాప్రభు, శ్రీరామకృష్ణ పరమహంసవలె ధర్మభక్తి ప్రక్రియలను రూపొందించటం.

మహత్తర శక్తి గలిగిన ఇంతమంది ఋషుల కార్యకలాపాలన్నీ ఒకేవ్యక్తి సంరక్షణలో నిర్విరామముగా జరగటం అపూర్వము, అద్వితీయము.

గురుదేవులు అందించే ముఖ్యసూత్రాలు కొన్ని

1. దేవతలను, దేవుళ్ళను అడుక్కోకండి, అర్హతను సంపాదించుకోండి . అవే లభిస్తాయి.
2. అడుక్కునేవారికి నిర్ణయించే హక్కులేదు.
3. విత్తండి, ఫలితాలు పొందండి.
4. నిరాడంబరముగా జీవించి ఉన్నతముగా ఆలోచనలు చేసి ఆచరణలో పెట్టుకోండి.
5. విజ్ఞతతో కూడిన కర్మ, ప్రారబ్ధాన్ని ఖచ్చితముగా మారుస్తుంది.
6. చమత్కారాలను కాంక్షించవద్దు.
7. జీవిత లక్ష్యాన్ని ఎ) వ్యక్తిగత ఉపాసన, బి) కుటుంబ సాధన, సి)సామాజిక ఆరాధన ద్వారా సాధించవచ్చు.
8. వ్యక్తిగత ఉపాసన ద్వారా లోభమును, కుటుంబ సాధనద్వారా మోహమును, సామాజిక ఆరాధన ద్వారా అహంకారాన్ని

జయించండి.

మనందరమూ ఈ క్రింది కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆయన వాంఛ.

1. ఉపాసన :

ఉదయించే స్వర్ణిమ సూర్యుని, అలౌకిక సౌందర్యాన్ని భావిస్తూ, నిత్యం 3 మాలల (3×108) గాయత్రీ మంత్రజపం.

2. సాధన :

లభించే ప్రేరణలను అనుగుణంగా, దోషాలను వదలిపెట్టి, సద్గుణాలను అలవరచుకోవటానికి నిరంతర ప్రయాస, వివేకము, సంయమము, సేవ, సాహసం పెంపొందించుకోవటం, సత్య ధర్మ పాలన.

3. ఆరాధన :

సమాజశ్రేయస్సు కొరకు తన సంపాదనలో కొంతభాగాన్ని కొంత కొంత సమయాన్ని నిత్యం కేటాయించడం, స్వాధ్యాయము సత్సంగము ప్రతినిత్యం ఏర్పాటు చేసుకోవటం.

4. బలివైశ్వము :

వంట కాగానే స్వల్పంగా అన్నం తీసుకుని, నేయి, బెల్లము కలిపి అగ్నికి గాయత్రీమంత్రంతో స్వాహా అని 5 ఆహుతులు చేయటం.

5. యుగయజ్ఞం :

సత్యముగ స్థాపనకై ప్రపంచానికి తగిన ప్రేరణనందించి సద్బుద్ధి ప్రవర్ధనకు, విశ్వకళ్యాణానికి, వాతావరణ కాలుష్య నివారణకు నిత్యం యుగయజ్ఞంచేసి కలిని నిరోధించవచ్చు.

ఇలాంటి కార్యక్రమాలను చేపట్టే దేవమానవులను చూస్తూ ఊరుకొని బాగున్నదని తలలూపటం బదులు, ఋషి సాంప్రదాయాన్ని తిరిగి

పునరుద్ధరింప చేయటానికి, మనము ఇవ్వగలిగినంత చేయూతనిస్తూ ఆయన అడుగుజాడలలో నడవగల్గడమే, ఆయనకు మనము ఇవ్వగలిగే గురుదక్షిణ.

గాయత్రీనిత్య సాధన (ఉపాసన)
గాయత్రీ మంత్రం

ఓం భూర్భువః స్వః, తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్యధీమహి, ధియోయోనః ప్రచోదయాత్

మంత్రార్థం

ఆ ప్రాణస్వరూపుడైన, దుఃఖ నాశకుడైన, సుఖస్వరూపుడైన, తేజస్వియైన, పాప నాశకుడైన, దేవ స్వరూపుడైన పరమాత్మను మేము అంతరాత్మలో ధరిస్తున్నాము. ఆ పరమాత్మ మాబుద్ధిని సన్మార్గము దిశలో ప్రేరేపించుగాక.

గాయత్రీమంత్ర జపవిధానం (బ్రహ్మసంధ్య)

1. పవిత్రీకరణము :

కుడిచేతిలోనికి జలం తీసుకుని గాయత్రీమంత్రం చదివి కుడిచేతితో ఆ జలమును శిరస్సుమీద, శరీరమంతటి మీద చల్లుకోవాలి.

2. ఆచమనం :

కుడిచేతితో జలమును తీసుకుని మూడుసార్లు ఆచమనం చేయాలి. ఆ సమయంలో గాయత్రీ మంత్రం చదవాలి. మూడు

ఆచమనముల తాత్పర్యం హ్రీం= సత్యప్రధానము; శ్రీం = సమృద్ధి ప్రధానము. క్లీం=చల ప్రధానము. మూడు ఆచమనములను తల్లిపాలను త్రాగుతున్నట్లు భావిస్తూ తీసుకోవాలి.

3. శేషాబంధనము :

ఆచమనం తరువాత శిఖను నీటితో తడిచేసి గాయత్రీమంత్రం చదువుతూ ముడివేయాలి. శిఖాబంధనం ప్రయోజనం బ్రహ్మరంధ్రంలో ఉన్నటువంటి సహస్రార పద్మంలోగల సూక్ష్మశక్తులను జాగృతం చేయటం ముడిలేకపోతే అక్కడ నీటితో తాకాలి.

4. ప్రాణాయామం :

1) స్వచ్ఛమైన చిత్తంతో కూర్చుని, నోరు మూసుకుని, కళ్లు మూసుకుని, నిదానంగా నాసిక ద్వారా శ్వాస పీల్చాలి. ఓం భూర్భువః స్వః అని మనస్సులో చదువుకోవాలి.

విశ్వమంతటా వ్యాపించియున్న దుఃఖ నాశకము, సుఖ స్వరూపమూనైన బ్రహ్మయొక్క చైతన్యశక్తిని నేను నాసిక ద్వారా ఆకర్షించుకుంటున్నాను, ఈ మంత్రంతో భావనతో గుండెల నిండుగా శ్వాసపీల్చాలి.

2) అప్పుడు గాలిని లోపల బంధించి "తత్సవితుర్వరేణ్యం", అనే మంత్ర భాగాన్ని జపించాలి. దాంతోపాటు నాసికతో పీల్చుకున్న ప్రాణము శ్రేష్ఠమైనది. సూర్యునితో సమానమైన తేజస్సుగలది, ఆ తేజము నా శరీరంలో అణువణువునా నిండుతున్నది, అని నిలపాలి. (పీల్చిన దానిలో సగంకాలం)

3) ఇప్పుడు నాసిక ద్వారా వాయువును నిదానంగా బయటకు

వదలుతూ "భర్గోదేవస్య ధీమహి" అనే మంత్రభాగాన్ని జపిస్తూ ఈ దివ్యప్రాణము నాపాపములను నాశనం చేస్తున్నది అని భావించాలి. (పీల్చినంత కాలమే వదలటానికి పట్టాలి)

4) గాలిని వదలిన తరువాత, ఎంతసేపు గాలిని బంధించి ఉంచామో అంతే సమయం బయట నిలపాలి. అంటే శ్వాస లేకుండా ఉంచాలి. "ధియో యోనః ప్రచోదయాత్" అనేమంత్ర భాగాన్ని జపించాలి, *భగవతి, వేతమాత, గాయత్రి మాసద్బుద్ధిని జాగృతం చేయాలని భావించాలి.*

5. న్యాసము :

న్యాసము అంటే ధరించటమని అర్థం. శరీరం అణువణువునా గాయత్రియొక్క సత్వగుణశక్తిని ధారణచేయటం, నింపటం, స్థాపన చేయటం, ఓతప్రోతం చేయటం (కలగలుపు) కోసం న్యాసం చేయాలి. గాయత్రీ బ్రహ్మసంధ్యలో బొటనవ్రేలు ఉంగరపు వ్రేలు ఉపయోగించాలి. ఆ రెండువ్రేళ్ళను కలిపి విభిన్న అంగాలను స్పర్శచేస్తూ ఈ విధంగా భావన చేయాలి. నా ఈ అంగము గాయత్రీశక్తి వలన పవిత్రము, బలిష్ఠము అవుతున్నది అని అంగస్పర్శతోపాటు ఈ మంత్రాలను ఉచ్చరించాలి.

1)	ఓం భూర్భువః స్వః, మూర్ధ్నై నమః	శిరస్సుతాకాలి
2)	తత్సవితుః, నేత్రాభ్యాం నమః	కళ్లు ,,
3)	వరేణ్యం; కర్ణాభ్యాం నమః	చెవులు ,,
4)	భర్గో ముఖాయ నమః	నోరు ,,
5)	దేవస్య కంఠాయ నమః	కంఠం ,,
6)	ధీమహి హృదయాయ నమః	గుండె ,,

7) ధియోయోనః నాభ్యై నమః బొడ్డు ,,

8) ప్రచోదయాత్ హస్తాభ్యాం నమః చేతులు ,,

6. గాయత్రిపటం ముందు జలం ధూపం, దీపం, గంధం, అక్షతలు, పుష్పం, నైవేద్యం తాంబూలం సమర్పించవచ్చు నిరాకార మనుకుంటే దీపం వెలిగించి, అగరువత్తి వెలిగించి, దీపాన్నే గాయత్రీ మాతగా భావించాలి. గాయత్రీ మాతను ఆహ్వానించి, ఆమె వచ్చి కూర్చున్నట్లు భావిస్తూ, ఈ మంత్రం చదవాలి.

ఆయాతు వరదే దేవీ, అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రి ఛందసాంమాతా, బ్రహ్మయోనే నమోస్తుతే.

తరువాత గాయత్రీమంత్ర జపం మూడు మూలలు (**3×108**) లేదా కనీసం ఒకమాల (**108**) చేయాలి. జపం చేస్తున్నప్పుడు ఆకాశంలో సూర్యునితో సమానమైన ప్రకాశ మండలం, దానిమధ్య సాకారం కావాలనుకుంటే గాయత్రీమాతను, నిరాకారమైతే "ఓం" అక్షరాన్ని ధ్యానించాలి.

7. జపం పూర్తియైన తరువాత జరిగిన పొరపాట్లను క్షమించమని ప్రార్థించాలి. విసర్జన మంత్రం చదవాలి.

ఉత్తమే శిఖరేదేవి, భూమ్యాం పర్వతమూర్ధని
బ్రాహ్మణేభ్యోహ్యను జ్ఞాతా గచ్ఛదేవి యధాసుఖమ్

8. తరువాత పాత్రలోని జలాన్ని సూర్యుని కెదురుగా నిలచితి, తులసికోటలో ధారగా వతలావి.

ఓం సూర్యదేవ సహస్రాంశో తేజోరాశే జగత్పతే,

అను కంపయమాంభక్త్యా గృహాణార్ఘ్యం దివాకర !

నిత్యహవన విధి (సాధన)

గాయత్రీ హవన విధిలో ఈ క్రిందివి చేయాలి.

1) అగ్నిస్థాపన
2) అగ్నిప్రదీపనం
3) సమిధాధానం
4) జలప్రసేచనం
5) ఆజ్యాహుతి హోమం
6) గాయత్రీ మంత్రాహుతులు
7) స్విష్టకృత హోమం
8) పూర్ణాహుతి
9) వసోర్ధార
10) హారతి
11) ఘృత అవఘ్రాణం
12) భస్మ ధారణం
13) శాంతి పాఠం

ప్రాతఃకాల ప్రార్థన

వహ్శక్తి హమే దో దయానిధే

కర్తవ్య మార్గ్‌పర్ డట్ జావే
వరసేనా పర ఉపకార్ మెహం
నిజ జీవన్ సఫల్ బనాజావే ॥వహ్॥

హం దీన దుఃఖీ నిర్బలోం వికలోం
కే సేవక్ బన్ సంతాప హరే
జోహో భోలాభటకే బిఛుడే
ఉస్‌కే తారే ఖుద్ తర్ జావే ॥వహ్॥

ఛల, ద్వేష, దంభ, పాఖండ, ఝూట్
అన్యాయ్‌సె నిశిదిన్ దూర్ రహే
జీవన్ కోశుద్ధ సరళ అపనా
శుచి ప్రేమ సుధారస బరసావే ॥వహ్॥

నిజ ఆన, మాన, మర్యాదా కా
ప్రభు ధ్యాన రహే అభిమాన రహే
జిస్ దేవ భూమి మే జన్మ లియా
బలిదాన్ ఉసీపర్ హోజావే ॥వహ్॥

యజ్ఞమహిమ

యజ్ఞరూపప్రభో హమారే భావ ఉజ్వల కీజియే
ఛోడ్ దేవే ఛల కపట కో మానిసక బల దీజియే ॥

1. వేదకీ బోలే ఋచాయే సత్యకో ధారణకరే
హర్షమే హో మగ్న సారే శోక సాగరసే తరే ॥

2. అశ్వమేధాధిక రచాయే యజ్ఞపర ఉపకారకో

ధర్మ మర్యాదా చలాకర్ లాభ దే సంసార్‌కో ॥

3. నిత్యశ్రద్ధా భక్తిసే యజ్ఞాది హం కర్తేరహే
రోగ పీడిత విశ్వ కే సంతాప సబ్ హరతే రహే ॥

4. కామ నామిటజాయె మనసే పాప అత్యాచారకే
భావనాయే పూర్ణ హోవే యజ్ఞ సే నర నారికీ ॥

5. లాభకారీ హో హవన హర్ జీవధారీ కేలియే
వాయు జల సర్వత్ర హో శుభ గంధకో ధారణ కియే ॥

6. స్వార్థ భావ మిటే హమారా ప్రేమ వథ విస్తారహో
"ఇదం నమమ"క సార్థక ప్రత్యేకమే వ్యవహార హో॥

7. హాథ జోడ ఝుకాయ మస్తక వందనా హం కర్ రహే
నాథ కరుణా రూప కరుణా ఆప్ కీ సబ్‌పర్ రహే ॥

యుగనిర్మాణయోజనా సత్సంకలములు :

ఉపాసనద్వారా లభించే ప్రేరణలకు అనుగుణంగా, దోషాలను వదలిపెట్టి, సద్గుణాలను అలవరచుకొనడానికి నిరంతరమూ సాధన చేయాలి.

1. మేము ఆస్తికతను, కర్తవ్య పరాయణతను మానవజీవితము యొక్క ధర్మముగా, కర్తవ్యముగా గుర్తిసాము.

2. శరీరమును భగవంతుని ఆలయముగా గుర్తించి, సంయమము, నియమపాలనద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకుంటాము.

3. మనస్సును జీవితముయొక్క కేంద్ర బిందువుగా గుర్తించి దానిని

ఎల్లప్పుడూ స్వచ్ఛంగా ఉంచుకుంటాము.

4. చెడు ఆలోచనల నుండి రక్షించుకొనుటకు నిత్యము స్వాధ్యాయ సత్సంగాలను ఏర్పాటు చేసుకుంటాము.

5. మమ్ము సమాజం యొక్క అభిన్న అంగంగా గుర్తుంచుకొని అందరి క్షేమమే మాక్షేమముగా ఎంచుకుంటాము.

6. వ్యక్తిగత సుఖం, స్వార్ధం కంటె సామూహిక స్వార్ధానికే ప్రాముఖ్యత నిస్తాము.

7. నాగరికత, నైతికత, మానవత్వము, సచ్చరిత్రత, ఉదారత, ఆత్మీయత, సమత, సహిష్ణుత, శ్రమశీలత లాంటి సద్గుణాలను నిజమైన సంపదగా గుర్తించి, వ్యక్తిగత జీవనంలో పెంచుకుంటాము.

8. సాధన, స్వాధ్యాయము, సంయమము, సేవాకార్యాలలో సోమరితనము, పొరపాటు జరుగనీయము.

9. నలువైపుల మాధుర్యము, స్వచ్ఛత, సౌజన్యము, నిరాడంబరతతో కూడిన వాతావరణాన్ని పెంపొందిస్తాము.

10. సాంప్రదాయాల కంటే వివేక పూరితమైన ఆచరణకు ప్రాముఖ్యత నిస్తాము.

11. అవినీతితో పొందిన సాఫల్యముకంటె నీతిమార్గమున పొందిన పరాజయాన్ని శిరసావహిస్తాము.

12. వ్యక్తి విలువను అతని విద్యార్హత, సంపద ద్వారాకాక, అతని సత్కర్మలు, సదాలోచనల ద్వారా గుర్తిస్తాము.

13. మా జీవితము స్వార్ధము కొరకుగాక, పరమార్ధం కొరకు వెచ్చిస్తాము.

14. ప్రపంచములో సత్ప్రవృత్తుల పుణ్యప్రచారము కొరకు మా సమయము, జ్ఞానము, శ్రమ, పలుకుబడి సాధ్యమైనంతగా వెచ్చిస్తాము.

15. ఇతరులు మాయెడల ఏవిధంగా ప్రవర్తించాలని కోరుకుంటామో మేము ఇతరులయెడ ఆ విధంగానే ప్రవర్తిస్తాము.

16. కష్టపడి నీతిగా సంపాదించిన ధనమునే స్వీకరిస్తాము.

17. ప్రతివ్రతాధర్మాన్ని, పత్నీవ్రత ధర్మాన్ని పరిపూర్ణ నిష్ఠతో పాటిస్తాము.

18. "మనిషి తన భాగ్యాన్ని తానే నిర్మించుకుంటాడు" అన్న విశ్వాసంతో మనం మారి ఇతరులను మార్చడానికి ప్రయత్నించేస్తే యుగం మారుతుంది. మనయుగనిర్మాణ సత్సంకల్పము సంపన్నమై తీరుతుంది.

ప్రాతఃకాల ప్రార్థన

1. ఆ శక్తి నొసంగుము దయానిధే
కర్తవ్యమార్గమున నడచుటకై
పరసేవా పర ఉపకారముల
మా జీవితమే ఫలవంతముగా ॥ ఆ శక్తి॥

2. దీన దుఃఖితుల దుర్బలుల
సంసేవకులుగ మము తీర్చు ప్రభూ
గతితప్పిన వార అమాయకులు
సన్మార్గము నొందగ జేయి ప్రభూ ॥ ఆశక్తి ॥

3. చల, ద్వేష, దంభ, దుర్భావనల
రేపవలును దరిరానీము ప్రభూ
మా జీవితమే శుద్ధ సరళముగ
శుచి, ప్రేమ, సుధారస పూరముగా ॥ ఆశక్తి ॥

4. మా ఆన మాన మర్యాదలపై
అభిమానము, ధ్యానము నిలిపెదము
ఏ దేవభూమి జన్మించితిమో
ఆత్మార్పణ మొసగెద మాభువికై ॥ ఆశక్తి ॥

యజ్ఞమహిమ

1. యజ్ఞరూప ప్రభో రగుల్బుము, భావవేదన మాహృదిన్
పారద్రోలగ, ఛల, కపటముల, మానసిక బలమీయవే ॥

2. వేదబుుక్కులు పాడినట్టుల, సత్యవ్రతను ధరింతుమూ
హర్ష సాగరమందు మునుగుచు, శోకమును తరియింతుమూ॥

3. అశ్వమేధాధికము పుణ్యము, యజ్ఞమయమగు జీవితం
ధర్మమర్యాదలచరించుచు, లాభమొసగగ ప్రజలకూ ॥

4. నిత్యశ్రద్ధా భక్తితో, యజ్ఞాది క్రతువుల జేతుమూ
రోగపీడిత విశ్వమును, సంతాపరహితము చేయగా ॥

5. పాప అత్యాచార భావన, పూర్తిగా కడతేర్తుమూ
కోర్కెలెల్లను తీరిపోవును, యజ్ఞమున నరనారికీ ॥

6. లాభమొసగునుగాక హవనము, జీవధారుల కెల్లనూ
వాయునీరము లెల్లడల శుభ, గంధమును ధరియింపగా ॥

7. స్వార్ధభావన వదలిపోవగ, ప్రేమపథ విస్తరణతో
'ఇదం నమమ'కు సార్ధకత ప్రతి, యొక్కరిని వరియింపగా ॥

8. కేలుమోడ్చి శిరస్సు వంచుక, వందనమ్మొనరింతుమూ
నాథ కరుణారూప కరుణను, మాపయింగురిపింపవే ॥

మరిన్ని వివరణలకై :

1) **శ్రీ డి.వి.యన్.బి. విశ్వనాథ్**
యుగనిర్మాణయోజన, గుంటూరు.

2) **శ్రీ గాయత్రీ శక్తిపీఠం**
నారాకోడూరు –522 212.
గుంటూరు. ఫోన్ : 0863–2534440

3) **యుగనిర్మాణయోజన**
గాయత్రీ తపోభూమి,
మధుర, ఉత్తరప్రదేశ్.
ఫోన్ : 0565 – 2530128, 2530399

4) **గాయత్రీ చేతనా కేంద్రము**
హెచ్.పి. రోడ్డు, మూసాపేట,
హైదరాబాద్ – 500 016.
ఫోన్ : 040–23700722, 32986922

5) **గాయత్రీ తీర్థ**
శాంతికుజ్, హరిద్వార్ – 249411, ఉత్తరాంచల్.
ఫోన్ : 01334–260602, 261955, 260309

WWW.awgp.org
email : shantikunj@awgp.org
hyderabad.ap.in@awgp.org
southindiazone@awgp.org